# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
మంగళవారం । 3 । అక్టోబర్ । 2023 । పేజీలు : 9


## మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని
# ముందుకు సాగాలి



### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2 (మనం న్యూస్): జాతిపిత మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మహాత్మా గాంధీ 154 జయంతిని పురస్కరించుకొని కార్ఖనాగడ్డ, కోతి రాంపూర్‌లోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శాంతియుత, అహింస మార్గం లో దేశానికి స్వతంత్ర సమపార్జన చేసిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని, ఆయన చూపిన మార్గం ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, నగర మేయర్ సునీల్ రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, ఫ్యాక్స్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం మరో సిరిసిల్ల, సిద్దిపేటలా
# అభివృద్ధి చెందనుంది: ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని, అక్టోబర్ 2 (మనం న్యూస్):రామగుండం నియోజకవర్గం మరో సిరిసిల్ల, సిద్దిపేటగా మారబోతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో కోటి రూపాయల నిధులు మంజూరు కోసం కోటి దండాలు పెట్టిన పరిస్థితులు ఉండేవని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి నియోజకవర్గానికి వందలాది కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి, అభివృద్ధికి చిరునామాగా మారుస్తున్నారన్నారు.

రామగుండం దశాబ్ది ప్రగతి సభ కనివిని ఎరుగని రీతీలో జరగడం సంతోషకరమని, సభ విజయవంతం చేసిన సకల జనులం దరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నగర మేయర్ డాక్టర్ బింగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కొమ్ము వేణు గోపాల్, పెంట రాజేశ్, జనగామ కవిత సరోజిని, కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, నాయకులు మాదాసు రామ మూర్తి, పాతపెల్లి ఎల్లయ్య, కలువల సంజీవ్, నారాయణ దాసు మారుతి,నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్ , చెలకలపల్లి శ్రీనివాస్, బోడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చె వేణు, దాసరి ఎల్లయ్య, పిల్లి రమేష్, అదర్ సండె సమ్మారావు, సట్టు శ్రీనివాస్, జక్కుల తిరుపతి, హమీద్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళలకు సఖి కేంద్రం అండగా నిలుస్తుంది

### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 2 (మనం న్యూస్): ఇంటా, బయట వేధింపులు, లైంగిక దాడులు, సామాజిక సమస్యలతో బాధపడే, హింసలకు గురయ్యే మహిళలకు అండగా నిలుస్తూ కావలసిన న్యాయ సహాయాన్ని అందించడానికి జిల్లా కేంద్రంలో సఖీ శాశ్వత భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సప్తగిరికాలనీలో 65.19 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సఖి వన్ స్టాప్ భవనాన్ని కలెక్టర్ గోపి, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంరక్షణ ధ్యేయంగా సఖి వన్ స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్త్రీలు ప్రధానంగా ఎదుర్కొనే వేధింపులు, గృహహింస, వరకట్న సమస్యలు, అక్రమ రవాణా వంటి సమస్యల పరిష్కరించేందుకు సఖి కేంద్రం కృషి చేస్తుందన్నారు.

హింసకు గురైన మహిళలకు, వయస్సు, తరగతి, కులం, విద్యా స్థితి, వైవాహిక స్థితితో సంబంధం లేకుండా శారీరక, లైంగిక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక వేధింపులను ఎదుర్కొంటున్న స్త్రీలకు మద్దతు, పరిష్కారాలు సఖి వన్ స్టాప్ సెంటర్‌లో అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ అనుమల్ల శోభారాణి, సిడబ్ల్యుసి చైర్మన్ ధనలక్ష్మి, కార్పొరేటర్లు దిండిగాల మహేష్, గంధె



మాధవి, గుగ్గిళ్ళ జయశ్రీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘునందన్ రావు, డిడబ్ల్యుఓ సరస్వతి, జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, సిడిపిఓలు సబిత, కవితా, కస్తూరి, ఉమా, సఖి సపోర్టివ్ ఏజెన్సీ కొండవీటి సత్యవతి, సఖి నిర్వాహకురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎదిగేటోళ్లను అణిచివేయడమే కాంగ్రెస్ ఏజెండా

- పదవిలో ఉండి ప్రజా సమస్యలపై ఆలోచన చేయలే
- ప్రతి గ్రామానికి అభివృద్ధి బాటలు వేసింది బిఆర్ఎస్ సర్కారే
- గ్యారెంటీ లేని పథకాలతో కాంగ్రెస్ పార్టీ మళ్లీ మభ్యపెడుతున్నది
- గొప్పగా ఆలోచన చేసి మన బతుకులను మార్చుకోవాలి
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్



మంథని,అక్టోబర్ 02,మనం న్యూస్ : పేదోడు ఆర్థికంగా రాజకీయంగా ఎదిగితే అణిచివేయడంతో పాటు కట్టడి చేయడం కాంగ్రెస్ ఏజెండా అని బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా సోమవారం మంథని మండలంలోని అడవిసోమన్‌పల్లి,నాగేపల్లి,స్వర్ణపల్లి,వెంకటాపూర్,మల్లారం,ఆరెంద,ఖాన్‌సాయిపేట,భట్టుపల్లి,ఎగ్లాస్‌పూర్,రచ్చపల్లి,సూరయ్యపల్లి,కాకర్లపల్లి,మైదుపల్లి మీదుగా గంగాపురి వరకు కొనసాగింది. అడవిసోమన్‌పల్లి గ్రామంలో ప్రారంభమైన పాదయాత్రకు అభిమానులు,పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.ఆయా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో నీరజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ పేద వర్గాలు రాజకీయంగా ఎదిగితే తమ కుర్చీలకే ప్రమాదమని ఎవరిని ఎదగకుండా కట్టడి చేస్తున్నారనీ అన్నారు. తనలాంటి వాళ్లు ధైర్యంగా ముందుకు వస్తే అనేక అపవాదులు,అబండాలు,అసత్య ఆరోపణలతో ప్రజలకు దూరం చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆయన వాపోయారు. 55 ఏండ్ల కాంగ్రెస్ పరిపాలనతో ఏ సమాజిక వర్గానికి న్యాయం చేయలేదన్నారు. ఎమ్మెల్యే పదవిలో ఉండి ప్రజా సమస్యలను పట్టించకోవడం లేదనీ నాటి నుంచి నేటి వరకు అలాంటి ఆలోచనలు ఎందుకు చేయడం లేదో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. అభివృద్ధి చేస్తే మళ్లీ ఓట్లు అడిగేందుకు అవకాశం ఉండదనే అభివృద్ధి పనులు చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమంలో విజయం సాధించని కాంగ్రెస్ పార్టీ తనలాంటి పేదోళ్ల రాజకీయంగా ఎదుగకుండా చేయడంలో విజయం సాధిస్తున్నారని ఆయన అన్నారు. తన 23 ఏండ్ల రాజకీయ జీవితంలో తనకు సంబంధం లేని విషయాలను అంటగట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోసం ఆలోచన చేస్తుంటే అబద్దాలతో ప్రజలను దూరం చేయాలని చూస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అంబేద్కర్‌ను అవమానించిందో మంథనితో పాటు అడవిసోమన్‌పల్లిలో కూడా అంబేద్కర్‌ను అవమానిస్తోందని,ఇక్కడి నాయకులు అంబేద్కర్ విగ్రహం పెడుతామంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బీడు భూములను సాగులోకి తీసుకురావాలని,గోదావరినదిలో వృధాగాపోతున్న నీటిని ఓడిసిపట్టేలా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి పనిచేయాల్సిందేనని ,అదేరీతిలో తాము ప్రాజెక్టు నిర్మాణానికి సహకారం అందించామని అన్నారు. భూములు కోల్పోయిన వాళ్లకు సరైన పరిహారం అందించేలా చర్యలు తీసుకున్నామని ఆయన గుర్తు చేశారు. సింగరేణి ఓసిపి విస్తరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేసిన చరిత్ర తనదేనన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రతి గ్రామానికి అభివృద్ధిబాటలు పడ్డాయని,ప్రజలకు వసతులు,సౌకర్యాలు కల్పించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ దేనని ఆయన అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయంటే మళ్లీ అనేక అబద్దాలతో ఓట్ల కోసం మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తుంటారని ఈ సారి గ్యారెంటీ లేని పథకాలతో వస్తున్నారని ప్రజలు మోసపోవద్దని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి పథకాలు అమలు చేస్తుంటే వాటికంటే ఎక్కువ ఇస్తామని గొప్పలు చెప్తున్న కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పథకాలు గుర్తుకురాలేదా అని ఆయన ప్రశ్నించారు. నాగేపల్లి గ్రామంలో ఇద్దరు ఎమ్మెల్యే ను ప్రశ్నించిన స్ఫూర్తి అందరిలో రావాలన్నారు. ఐదేండ్లుగా పదవిలో ఉండి రూ.2.75 లక్షల జీతం తీసుకుంటున్న ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై ఎందుకు పోరాటం చేయడంలేదని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల కనీస అవసరాలు,సమస్యలను తీర్చాల్సిన బాధ్యత లేదా అన్నారు. అధికారంలో ఉండి కూడా తాము అనేక పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు.మీ బిడ్డగా కష్టాలు చెప్పుకుని మిమ్మల్ని చైతన్యం చేసేందుకే పాదయాత్ర చేపట్టానే కానీ ఓట్ల కోసం కాదన్నారు. గొప్పగా ఆలోచన చేయకపోతే మన బతుకులు మారవని,మన భవిష్యత్ తరాలకు ప్రమాదాం పొంచి ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో బిఆర్ఎస్ మండల నాయకులు,గ్రామ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు,మహిళలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి పాల్గొన్న ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ముత్తారం,అక్టోబర్ 02,మనం న్యూస్ : ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ బస్టాండ్లో మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దొడ్డ బాలాజీ,మద్దెల రాజయ్య,పలువురు నాయకులు మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో ఓ సామాన్య మానవునిగా పుట్టిన మహాత్మా గాంధీజీ తెల్లదొరలను శాంతి అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారు. ఆ సమయంలో యావత్ భారతావని అంతా అతని శాంతియుత పోరాటానికి మద్దతు పలికింది కోట్లాది మంది జనాలు ఆయన వెంట నడిచారు. ఈ సందర్భంలోనే ఆయన విశ్వం మొత్తానికి ఆదర్శంగా నిలిచారు. అలాంటి మహోన్నత వ్యక్తికి స్వాతంత్ర్యం రాకముందు ఎన్నో అవమానాలు ఎదురయ్యాయి.అయినా వాటన్నింటనీ అధిగమించి మహాత్ముడు ఓ వ్యక్తి నుండి మహాశక్తిలా మారాడు. బ్రిటీష్ వారు మన దేశం నుండి వెళ్లిపోయేందుకు సహాయ నిరాకరణ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం స్వదేశీ వంటి ఉద్యమాలు ఎన్నో చేశారు. భారతదేశం గర్వించదగిన మహానీయులలో మహాత్మా గాంధీ ఒకరు అని చెప్పేకంటే అందరికంటే ముందుంటారు అని చెప్పొచ్చు భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచింది. అందుకే ఆయన మహాత్ముడు అయ్యారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోర్నేని బుచ్చంరావు,బక్కతట్ల కుమార్,చేలుకల జితేందర్,నిమ్మతి ఆశాలు,అల్లం సంపత్,గుడి కొండాల్ రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,కోల విజయ్,ఆకోజు అశోక్,చోప్పరి సదయ్య, బైరి రాజు,మూగ రవీందర్,నెత్తెట్ల కిరణ్,సంగం గట్టయ్య, వీరగోని అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో పుట్ట మధును గెలిపియండి

## మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ



ముత్తారం,అక్టోబర్ 02,మనం న్యూస్ : రానున్న ఎన్నికల్లో పుట్ట మధును ఆశీర్వదించి గెలిపిస్తే మంథని నియోజకవర్గ ప్రజలను కడుపులో పెట్టి చూసుకుంటానని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సోమవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మచ్చుపేట, మైదంబండ ,పోతారం ,సర్వారం, కేశనపల్లి, దడియాపూర్ గ్రామాలలో ప్రజా ఆశీర్వాదయాత్ర కొనసాగింది. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ మాట్లాడుతూ 2014 లో ఎమ్మెల్యేగా గెలిచి 218 పెళ్ళిళ్లు చేసి ఒక మేనమామ లాగా ఆశీర్వదించిన పుట్ట మధుకర్‌ను రానున్న ఎన్నికలలో గెలిపిస్తే మేనమామ లాగా అన్న తమ్ముడి లాగా అన్న తమ్ముడి లాగా ఇంకా ఎన్నో సేవలు చేస్తూ హనునిత్యం ప్రజలకోసం పరితపిస్తూ అభివృద్ధిలో ముందుండే నాయకుడు పుట్ట మధుకర్ అన్నారు. హైదరాబాద్‌లో శ్రీ కోత్వాల్ రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి ఏ విధంగానైతే హాస్టల్లు కట్టించి పేద విద్యార్థుల చదువు కోసం పాటుపడ్డారో అదే తరహాలో పుట్ట మధుకర్ను భారీ మెజార్జితో గెలిపిస్తే అదే తరహాలో హాస్టల్లు కట్టించి పేద విద్యార్థులకు అండగా నిలబడి సహాయం చేస్తాడన్నారు. 40 సంవత్సరాలు పాలించిన నాయకులు చేయలేని పనులను 9 సంవత్సరాలలో చేసిన ఘనత పుట్ట మధుకరుదే అన్నారు. అభివృద్ధికే నిదర్శనం ఖమ్మంపల్లి బ్రిడ్జి ముత్తారం నుంచి పారుపల్లి పోతారంకు రింగ్ రోడ్డు వేసి ప్రజల కష్టాలను తీర్చిన ఘనత పుట్ట మధుకర్ దే అన్నారు. అటువంటి వ్యక్తిని ఆశీర్వదించి మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే తమ అభివృద్ధి ఏంటో చూపిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్,జెడ్పిటిసి చేలుకల స్వర్ణలత అశోక్‌కుమార్‌యాదవ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్,మండల మహిళా అధ్యక్షురాలు పప్పు స్వరూప, సర్పంచులు మేడగోని సతీష్,ఎర్రం శారధ సదానందం,నెత్తెట్ల మహేందర్,వేలువురి సంపత్ రావు, ఎంపిటిసిలు బియ్యాని శ్యామల సదానందం,రామగల్ల పోచమ్మ మధుకర్,పిఎసిఎస్ చైర్మన్ రాజిరెడ్డి,పోతిపెద్ది కిషన్‌రెడ్డి,సూదాటి రవీందర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి

## జయంతి వేడుకలు




ఇల్లందకుంట మనం న్యూస్ : మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగ్లే రామారావు ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి ల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ శాంతి,అహింస సత్యాగ్రహమే ఆయుధంగా పోరాడి కొట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వాత్రంత్యం అందించిన మన జాతిపిత మహాత్మాగాంధీ సేవలు మరువలేనివని అన్నారు. అలాగే మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి కూడా ఒకే రోజు కావడం గర్వించదగ్గ విషయమని, వారు దేశానికి చేసిన సేవలు మారువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ చైర్మన్ బండి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడిశాల పరమేష్, బొమ్మ శ్రీనివాస్, యూత్‌నాయకులు గంగారపు మహేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కారం విష జ్వరంతో మహిళా మృతి



ముత్తారం,అక్టోబర్ 02,మనం న్యూస్ : ముత్తారం మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన బర్ల రజిత(42) విషజ్వరంతో ఆదివారం రాత్రి మృతి చెందింది. జ్వరంతోపాటు రక్తకణాలు తగ్గడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. రజితకు భర్త శ్రీనివాస్,బిడ్డ కొడుకు ఉన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు



ఇల్లందకుంట మనం న్యూస్: మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్ ,ఎంపిడిఓ శంకర్ లు గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతావనికి ఆ మహనీయుడు చేసిన సేవలు మరువలేనివని ,జాతి గర్వించదగిన నాయకుడు గాంధీ జి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఎక్కటి సంజీ వరెడ్డి, దంసాని విజయకుమార్, రణధీర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 2 (మనం న్యూస్): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో సోమవారం నాడు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బ రాయు డుతో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుబ్బరాయుడు మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశ విముక్తి కోసం స్వాతంత్రోద్యమానికై పోరాడిన నాయకుల్లో గాంధీజి అగ్రనాయకుడన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం చేసిన ఉద్యమాలలో వారు ఎంచుకొని పాటించిన మార్గాలైన సత్యం, అహింస నేటికీ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. నేటి తరం గాంధీ జీవనశైలి, నియమాలను స్ఫూర్తిగా తీసుకొని పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఆర్ఐ లు ఎం.సురేష్, ఎస్.శేఖర్ బాబు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి



కరీంనగర్,అక్టోబర్2( మనం న్యూస్): నగర బిజెపి పశ్చిమజోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీని భారత దేశ ప్రజలు కాదు ప్రపంచ దేశాలలో కూడా గాంధీ జయంతిని నిర్వహిస్తారని, భారతదేశ స్వతంత్ర పోరాటంలో సత్యాగ్రహం ద్వారా, అహింసా పద్ధతుల్లో దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొన్నారనీ కొనియాడారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రెడ్డి, శ్రీనివాస్ బాలు, మామిడిపల్లి రమేష్, ఈ రెడ్డి తిరుమలరెడ్డి, అబ్బిడి మాధవరెడ్డి, చంద్రగిరి వేణు,శీతల రమేష్ చంద్ర, ఉ డారపు విద్యాసాగర్, చంద్ర పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరిఫ్



లక్షెట్టిపేట్, అక్టోబర్ 2 (మనం న్యూస్): ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి.ఆరిఫ్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశావర్కర్లు నిర్వహిస్తోన్న సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన వారికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గ్రామాలలో ఆశ వర్కర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ ఎప్పుడు మద్దతుగా ఉంటుందన్నారు. రాబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ విజయ కేతనం ఎగరవేసి చిరు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ శ్రీధర్, మూల లచ్చన్న, మూల కిషన్, రాజు, చంద్రమౌళి, నవాబ్ ఖాన్, షఫీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

లక్షెట్టిపేట్, అక్టోబర్ 2 (మనం న్యూస్ ): పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాఘవేంద్ర రావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గాంధీజీ అహింస మార్గమే నేటి సమాజానికి ఆదర్శమని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధులను గుర్తుంచుకుని వారి త్యాగాలను స్మరించుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బాపూజీ కలలుగన్న సౌరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధేయ మార్గంలో నడిచి ఉత్తమ పౌరులుగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ కల్లెడ రాజశేఖర్, ఆర్ఐ సంజీవ్,మున్సిపల్ మేనేజర్ శ్రీహరి, నాయకులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడవాలి

### ఆర్డీఓ ఆనంద్ కుమార్



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 2 (మనం న్యూస్): మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో నడవడమే మహాత్మునికి ఇచ్చే అసలైన నివాళి అని ఆర్డీఓ ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్ , జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ,₹ గాంధీ తన జీవితంలో జరిగిన అనుభవాలను తెలుపుతూ సత్య శోధన, సత్యంతో నా ప్రయోగాలు అనే ఆటోబయోగ్రఫీ పుస్తకాన్ని రచించారని, జీవితాంతం సత్యం, అహింస మార్గంలో గాంధీ గడిపారన్నారు. మహాత్మా గాంధీ జీవితం నుంచి మనమంతా ప్రేరణ పొందాలని, వారి ఆశయాలను పాటించాలన్నారు. గాంధీజీ జీవనాన్ని పరిశీలిస్తే మనం ఎలా ఉండాలో, ఉండకూడదు తెలుస్తుందని తెలిపారు.

## పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన సెక్టార్ అధికారులు



మంచిర్యాల, అక్టోబర్ 2 (మనం న్యూస్): మంచిర్యాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లను ఎన్నికల సెక్టార్ అధికారులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు రాములు, కృష్ణ, పాఠశాల ప్రధానాచార్యులు రాజు, 148 పిఎల్ఓ ఆకుల లావణ్య, 149 పిఎల్ఓ నజ్రీన్, హైమద్‌లు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతం

**ఒకే రోజు 6,166 మంది రక్త దానం**

**- వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు**

**- గాలిపెల్లి కుమార్‌ను అభినందించిన సిపి రెమా రాజేశ్వరి**



పెద్దపల్లి, అక్టోబర్ 2 (మనం న్యూస్): ప్రాణాపాయంలో ఉన్న వారిని ఆదుకు నేందుకు పెద్దపల్లి పోలీస్ శాఖ నిర్వ హించిన మెగా రక్తదాన శిబిరం రికార్డు సృష్టించింది. సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళా శాల మైదానంలో పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసులు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ శాఖ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో రికార్డు స్థాయిలో 6,166 మంది రక్తదానం చేశారు. సోమవారం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల మైదానంలో పెద్దపెల్లి సబ్ డివిజన్ పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ప్రారంభించారు. దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా 6వేల166 మంది రక్తం దానం చేయడంతో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు పొందింది. సుల్తానాబాద్ సీఐ జగదీష్, ఎస్సై విజేందర్ ఆదేశాల మేరకు గాలిపల్లి కుమార్ 50 మంది రక్త దాతలను కరీంనగర్ నుండి తీసుకెళ్ళి రక్తదానం చేయించారు. కరీంనగర్ కు చెందిన మెగా అభిమాని గాలిపెల్లి కుమార్ నిత్యం 365 రోజులు రక్త దానం చేయిస్తూ ప్రతి రోజూ ఎన్నో ప్రాణాలు కాపాడుతున్నారని పేర్కొంటూ సిపి రెమా రాజేశ్వరి అభినందించారు.జ

# సకల వర్గాలను కెసిఆర్ కంటికి రెప్పలా కాపాడుతున్నారు

### ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, అక్టోబర్ 2 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని సకల వర్గాలను, కులాలను కంటికి రెప్పలాగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కాపాడుతున్నారని వారికి తగిన గౌరవాన్ని,ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ లో పద్మనాయక కళ్యాణం మండపం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం,ప్రతి ముఖంలో ఆనందం నింపుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుల సంఘానికి ఆత్మగౌరవ భవనాలను నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతుంది కేసీఆర్ అని తెలిపారు. రామగుండంలో గులాబీ జెండా మద్దతుగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగరపాలక డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు, నాయకులు చెప్యాల రామారావు,సాగర్ రావు, కాల్వ శ్రీనివాస్,గంగ శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

## న్యాయమూర్తి రవి




సిర్పూర్ టి, అక్టోబర్ 2 (మనం న్యూస్): ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సిర్పూర్ టీ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి పి.రవి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు అవరణలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సిర్పూర్ టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు అవరణలోని చెత్త, చెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఇల్లు శుభ్రంగా ఉంటే ఇంట్లో లక్ష్మీ ఉంటుందని, అదేవిధంగా మన పరిసరాలను కూడా శుభ్రంగా చేసుకొని డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు దరిచేరకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నాతో పాటు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సిర్పూర్ కార్యక్రమం లో పాల్గొన్న సిర్పూర్ టీ ఎస్సై దీకొండ రమేశ్, మరియు న్యాయవాదులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొజ్జల కిషోర్ కుమార్, న్యాయవాదులు గంట కళ్యాణ్, కోర్టు సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..?



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 2 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తోన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించ డం సరైంది కాదని చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజారమేష్ అన్నారు. సోమవారం జైపూర్ మండల కేంద్రంలో మధ్యాహ్న బోజన కార్మికులు నిర్వహిస్తోన్న సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని, వారికి ఫిక్స్‌డ్ వేతనం అందించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచాలని, పెండింగ్ వేతనాలు అందించాలని శ్రమ దోపిడి నుండి వారిని కాపాడాలని అన్నారు. లేనిపక్షంలో వారు చేస్తోన్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ఉండి, పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



శంకరపట్నం అక్టోబర్2( మనం న్యూస్)శంకరపట్నం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్ పెద్దనాన్న గంట రామ స్వామీ మృతి చెందగా సోమవారం ఆయన కుటుంబ సభ్యు లను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కీసర సుజాత సంపత్, ఎంపీటీసీ బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# అహింసను మించిన ఆయుధం లేదు

## అదనపు కలెక్టర్ రాహుల్

## సబ్ జైల్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



లక్షెట్టిపేట్, అక్టోబర్ 2 (మనం న్యూస్): అహింసను మించిన ఆయుధం లేదని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. సోమవారం పట్టణంలోని సబ్ జైల్ లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తనతో జీవితాలను మంచిగా మార్చుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీ పాత్ర మరువలేనిదన్నారు. అహింసను ఆయుధంగా చేసుకుని ఎన్నో ఉద్యమాల ద్వారా దేశ ప్రజలను స్వాతంత్ర్యం కోసం ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. క్షణికావేశంలో తప్పులు చేసి జైలు జీవితం అనుభవించడం బాధాకరమన్నారు. కోపాన్ని అదుపులో ఉంచుకుని నేరాలకు దూరంగా ఉండాలని ఖైదీలకు సూచించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి నేరాలకు పాల్పడటం తరచుగా జరుగుతుందన్నారు. జైలు జీవితం ద్వారా పరివర్తన మంచి చెంది సమాజంలో మంచి పౌరులుగా రాణించాలన్నారు. తహసీల్దార్ రాఘవేంద్ర రావు మాట్లాడుతూ తప్పులు చేయడం మానవ సహజమని, జైలు నుంచి విడుదల అయిన తర్వాత మంచిగా మారి తమ కుటుంబాలతో మంచిగా బ్రతుకుతూ, సమాజానికి మంచి చేయాలని కోరారు. సిఐ కృష్ణ మాట్లాడుతూ నేరాలు చేయడం ద్వారా ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నాం అవుతాయని, నేరం చేసి ఇబ్బందులు పడవద్దని హితవు పలికారు. ఒకసారి పోలీస్ కేసు నమోదు అయితే ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హులు అవుతారని, నేరాలు జరుగుతున్న తీరును, వాటి పరిణామాలను వివరించారు. అనంతరం సబ్ జైలర్ స్వామి మాట్లాడుతూ... జైలులో ఖైదీలకు యోగ, ధ్యానం క్రమం తప్పకుండా నేర్పిస్తున్నట్లు వారిలో సత్ప్రవర్తన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు మేరకు ఆహారం, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో ఖైదీలలో మంచి పరివర్తన కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం పలువురు ఖైదీలు యోగాసనాలు వేసి అబ్బురపరిచారు. పోటీల్లో గెలుపొందిన ఖైదీలకు కార్యక్రమ అతిధులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కల్లెడ రాజశేఖర్, మేనేజర్ శ్రీహరి, జైలు అధికారులు సప్ప రాములు, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేతకాని కులస్తులపై బిఆర్ఎస్ ప్రభుత్వ వివక్ష



నస్పూర్, అక్టోబర్ 2 (మనం న్యూస్): నేతకాని కులస్తులపై బిఆర్ఎస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని నేతకాని మహా సంక్షేమ సంఘం నాయకులు వ్యాఖ్యానించారు. సోమవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో సంఘ నాయకులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గలలో 19 స్థానాల్లో గెలుపు, ఓటమిలను ప్రభావితం చేయగల స్థాయిలో నేతకాని జనాభా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22లక్షల జనాభా ఉన్నప్పటికీ తమ కులస్తులను ఏ పార్టీ గుర్తించడం లేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లను కలువడానికి అనుమతి కూడా ఇవ్వడం లేదన్నారు. నేతకానిలు ఎదగడానికి అన్ని పార్టీలు ఎక్కువ శాతం టికెట్లు కేటాయిస్తే పార్టీలకతీతంగా గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ పట్టణంలో నేతకాని కులస్తులకు భవనం ఏర్పాటు చేయాలన్నారు. గతంలో నేతకాని అని సర్టిఫికెట్ ఇచ్చేవారని ప్రస్తుతం అన్లైన్ లో నేకాని అని ఉండడంతో విద్యార్థుల ఉన్నత చదువులకు ఇబ్బందులు కలుగుతున్నాయని వెంటనే దాన్ని సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహ సంక్షేమా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, వైస్ ప్రెసిడెంట్ కమెర ప్రకాష్, దుర్గం నగేష్, సంతోష్, యువరాజ్, శంకరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా... సిఎం మనసు మార్చు...

## గాంధీ విగ్రహానికి అంగన్వాడీల వినతి పత్రం



మెట్ పల్లి, అక్టోబర్ 2 (మనం న్యూస్): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గత 22 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తోన్న అంగన్వాడీలు సోమవారం గాంధీ జయంతి సందర్భంగా వినూత్న నిరసన చేపట్టారు. సిఎం కెసిఆర్ మనసు మార్చాలని కోరుతూ గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. మహాత్ముని జయంతి సందర్భంగా మొదట ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన అంగన్‌వాడీలు, విగ్రహానికి వినతిపత్రం అందించి, తమ సమస్యలు పరిష్కరించేలా కెసిఆర్ మనసు మార్చాలని నినదించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిల సంఘం కార్యదర్శి భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు మాదాస్తు లక్ష్మి, మాదాస్తు పద్మ, తిరుక్కో వేల శ్రీదేవి, నజీమా, విజయలక్ష్మి, సుమలత, కోలు సుమలత, దీప, మల్లాపూర్ మండల్సం ధ్యారాణి,రజిత, ఇబ్రహీంపట్నం మండల్ సమీం సుల్తానా, జి లక్ష్మి నర్సు, బోడ ప్రమీల, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

# ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా మణికంఠ రెడ్డి



కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 2 (మనం న్యూస్): ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా కరీంనగర్ జిల్లాకు చెందిన కసిరెడ్డి మణికంఠ రెడ్డి ఎన్నికయ్యారు. బీహార్‌లో జరిగిన ఎఐఎస్ఎఫ్ జాతీయ 30వ మహాసభల సందర్భంగా ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆయనను జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీర పోరాటాలు సాగించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై రానున్న రోజుల్లో ఉద్యమాలు నిర్వహించడంతో పాటు ఏఐఎస్ఎఫ్ బలోపేతానికి కృషి చేయనున్నట్లు మణికంఠ రెడ్డి తెలిపారు. మణికంఠ రెడ్డి ఎన్నిక పట్ల కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి రామారపు వెంకటేష్,మచ్చ రమేష్,ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శులు కనకం సాగర్,కేషబోయిన రాము,మామిడిపెల్లి హేమంత్,విష్ణు తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీ విగ్రహానికి ఆశావర్కర్ల వినతిపత్రం



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 2 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆశా వర్కర్లు సోమవారం గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. గత ఎనిమిది రోజులుగా పట్టణంలో సమ్మె నిర్వహిస్తోన్న ఆశాలు శిబిరం నుంచి గాంధీ చౌక్ వరకు పాదయాత్ర నిర్వహించి, మహాత్ముని విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కెకె.మహేందర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, చొప్పదండి ప్రకాష్ , ఆకునూరి బాలరాజు, గోనె ఎల్లప్ప తదితర కాంగ్రెస్ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి, ఆశాలకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, అశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేణి మంజుల, కార్యదర్శి జయశీల, భారతి, కస్తూరి , గాయత్రి, రుచిత, లావణ్య, లత, చంద్రకళ, హెప్సి, దేవలక్ష్మి, మమత, లక్ష్మీ, వనిత, వరలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ అంటే విశ్వాసం..

# కెసిఆర్ అంటే మోసం




- బొగ్గు బాయిలను ఓపెన్ కాస్టులతో బొందల గడ్డను చేస్తోన్న కెసిఆర్
- ఓటమి భయంతోనే సింగరేణి ఎన్నికలను అడ్డుకుంటున్నారు
- బిఆర్ఎస్‌లో మహిళలకు 33 శాతం సీట్ల కోసం కవిత కెసిఆర్‌ను అడగదా..?

: దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

మంచిర్యాల, అక్టోబర్ 2 ( మనం న్యూస్) :ప్రపంచవ్యాప్తంగా భారతావనిని అగ్రస్థానంలో నిలబెట్టిన ప్రధాన నరేంద్ర మోడీ విశ్వాసానికి ప్రతి రూపమైతే.. మాయమాటలతో పబ్బం గడుపుకునే తెలంగాణ సిఎం కెసిఆర్ మోసానికి నిలువెత్తు సాక్ష్యమని దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. మోడీ గొప్ప నాయకులని ప్రపంచ దేశాల నేతలే కొనియాడదుతున్నారన్నారు. దేశంలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకే 33 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పించిన సిద్ధాంతం కోసం పనిచేసే నాయకులు మోడీ అని కొనియాడారు. సోమవారం మంచిర్యాల పట్టణంలో గాంధీ జయంతి సందర్భంగా రఘునాథ్ ఎరవెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమానికి రఘునందన్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మోడీ నాయకత్వంలో భారత దేశం ప్రపంచ వ్యాప్తంగా సగర్వంగా ఎదుగుతుంటే, ఎలాంటి అవగాహన లేని కెటిఆర్ అర్థం పర్థం లేని విమర్శలకు పాల్పడుతున్నారన్నారు. చెట్టుపేరు చెప్పుకుని కాయలు అమ్ముకున్నట్లు, నాయన ముఖ్యమంత్రి అయితే తెలంగాణలో పనులు, పైసలు సంపాదించవచ్చని కెటిఆర్ అమెరికా నుంచి ఇక్కడికి వచ్చారని ఎద్దేవా చేశారు. వాళ్ల నాయన అంటే నమ్మకమని వ్యాఖ్యానించిన కెటిఆర్, ప్రజల విషయంలో ఎక్కడ నమ్మకంగా ఉన్నారో ప్రకటించాలని సవాల్ విసిరారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కెసిఆర్ ఏ మేరకు అమలు చేశారో మొదట ప్రజలకు వివరించాలన్నారు. కెసిఆర్ అంటే వంచన, మోసమని వ్యాఖ్యానించారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన కెసిఆర్, ఇప్పుడు ఉద్యోగాల ఊసెత్తితేనే గరమవుతున్నాడని పేర్కొన్నారు. సింగరేణి ని ఓపెన్ కాస్టులతో బొందలగడ్డలా మారుస్తున్నది కెసిఆర్ కాదా..? అని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులు బిఆర్ఎస్ పట్ల వ్యతిరేకతతో ఉన్నారని గ్రహించి, గుర్తింపు సంఘ ఎన్నికలు జరుపకుండా కుట్రలకు పాల్పడుతున్నారని రఘునందన్‌రావు ఆరోపించారు. తెలంగాణ వచ్చిన నాడు సింగరేణిలో ఎన్ని శాశ్వత ఉద్యోగాలున్నాయి, ఇప్పుడున్న కొలువులెన్ని..? పెరిగాయా..? తగ్గాయా..? అనే విషయాలు కెటిఆర్ చెబుతారా... కెసిఆర్ వివరిస్తారా..? ప్రజలు నిలదీయాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఓపెన్ గనులు వద్దని చెప్పిన కెసిఆర్, ఇపుడు వాటిని పెంచి పర్మినెంటు ఉద్యోగాలను తగ్గించారని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో ధర్నా చేస్తేనే కేంద్రం భయపడి మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని ఎమ్మెల్సీ కవిత ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇటీవల బిఆర్ఎస్ ప్రకటించిన అభ్యర్థుల్లో కొంత మంది కూర్చోలేని వారు, మరి కొంత మంది నడవరాని వారు, ఇంకొంత మంది మాట్లాడరాని వారున్నారని, వారందరినీ పక్కన బెట్టి 33 శాతం రిజర్వేషన్ల చొప్పున మహిళా అభ్యర్థులను నిలబెట్టాలని కవిత తండ్రి కెసిఆర్‌ను ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. కవిత తెలంగాణకు రాకముందు బతుకమ్మ పండుగ ఆడలేదా..? ఆమె అమెరికా నుంచి బతుకమ్మను తెచ్చి, విత్తనాలు జల్లితే మొలిచిన తంగేడు, మొగిలిపూలతోనే మన ఆడపడుచులు బతుకమ్మలు ఆడుతున్నారా..? అవునా అక్కలారా అంటూ మహిళలను ప్రశ్నించారు.మాజీ ఎం.పి.వివేక్ వెంకటస్వామి మాట్లాడతూ ప్రజా సేవ చేస్తూ నిత్యం అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోన్న రఘునాథ్‌ను రాబోయే ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ మహిళలను ఆదుకోవడానికి మహిళా రిజర్వేషన్ బిల్ తెచ్చి వారిలో మనో ధైర్యాన్ని నింపారన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ ఎరవెల్లి పౌండేషన్ అధినేత, మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రఘునాథ్ ఎరవెల్లి , మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీదేవి, కార్యదర్శి వాణి, బిజెపి నాయకులు పేరం రమేష్, వెంకటేశ్వర రావు, పెద్దపల్లి పురుషోత్తం, రజినిశ్ జైన్ మున్న రాజ సిసోడియా, పురుషోత్తం జాజు, తుల ఆంజనేయులు, రేకందర్ వాణి, ఆకుల అశోక్‌వర్ధన్, దేవేందర్, అమిరిషెట్టి రాజు, బూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు గ్యారంటీ పథకాలు

### ప్రతి ఇంటికి గ్యారంటీ కార్డు చేరవేస్తాం

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



కరీంనగర్, అక్టోబర్ 2 (మనం న్యూస్)ః కాంగ్రెస్ విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు చేరవేస్తామని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని 48 వ డివిజన్ భారత్ టాకీస్ చౌరస్తా, కమాన్ నుండి పద్మశాలి స్ట్రీట్, పాతబజార్లలో గడప గడపకు ఆరు గ్యారంటీల కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల ఇరవై అయిదు వందల రూపాయలు,అయిదు వందలకే గ్యాస్ సిలిండర్,ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం లభిస్తోందని,ఈ పథకాన్ని మహిళలు మెచ్చుకుంటున్నారని అన్నారు.రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం ఇలా ఆరు గ్యారంటీలు అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయని ప్రజలు అంటున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 48వ డివిజన్ అధ్యక్షుడు నాగుల సతీష్, నాయకులు పొరండ్ల రమేష్, చర్ల పద్మ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్,దండి రవీందర్,ముల్కల కవిత,కుర్ర పోచయ్య, ముక్క భాస్కర్,పెద్దిగారి తిరుపతి,షేక్ శేహెన్షా, మెతుకు కాంతయ్య,బత్తిని చంద్రయ్య గౌడ్,నెల్లి నరేష్,ఖలీల్ ,మహమ్మద్ భారీ,బషీర్, ఇమామ్,కీర్తి కుమార్,ఆంజనేయులు, సిరాజొద్దీన్, వంగల విద్యాసాగర్,మామిడి సత్యనారాయణ రెడ్డి,అన్నే జ్యోతి,స్వరూప, మహాలక్ష్మి,ఎగ్గడి శారద,అశ్రఫ్ ఖురేషి,సుంకరి గణపతి,నదిమ్,ముల్కల యోనా,శ్రీకర్,ఇమ్రాన్,జిలకర రమేష్, జమీల్ ఖాన్,సాగర్,ఉప్పరీ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గాంధీ సద్భావన ర్యాలీ



కరీంనగర్, అక్టోబర్ 2 (మనం న్యూస్)ః గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నగరంలో గాంధీ సద్భావన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గాంధీరోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధిజీ అనుసరించిన మార్గం చాలా గొప్పదన్నారు. ఆయన చూపిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు. గాంధీజీ ఔన్నత్యాన్ని తెలియజేయడంతో పాటు గొప్పతనాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం కోసం గాంధీ సద్భావన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. గత 34 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని కృషి చేస్తున్నందుకు, సంచలనాత్మక ఫలితాలను సాధిస్తున్నందుకు గాను గాంధీ క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు 2023 సంవత్సరానికి తనకు ప్రతిష్టాత్మక గాంధీ సేవా పురస్కారాన్ని అందించడం గర్వంగా ఉందని నరేందర్‌రెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు. పురస్కారం రావడానికి భాగస్వాములైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ర్యాలీ సందర్భంగా సుమారు 150 మంది విద్యార్థులు గాంధీ వేషధారణలో పాల్గొని విశేషంగా అకట్టుకున్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన పలు ప్రతిభా పాటవ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు.

## నాకు అవకాశమిస్తే గెలిచి చూపిస్తా

### బిజెపి మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు



మానకొండూరు, అక్టోబర్ 2 (మనం న్యూస్)ః రాబోయే ఎన్నికల్లో పార్టీ అధిష్టానం తనకు పోటీ చేసే అవకాశం కల్పిస్తే గెలిచి చూపిస్తానని మానకొండూరు నియోజకవర్గ బిజెపి ఇంచార్జి గడ్డం నాగరాజు స్పష్టం చేశారు. బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జ్, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి పోల్సాని మురళీధర్ రావును సోమవారం ఆయన హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గంలో స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ గత 32 సంవత్సరాలుగా పార్టీ కోసం నిరంతరం పాటుపడుతున్నట్లు తెలిపారు. ప్రజాసేవలో మానకొండూర్ నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాల కోసం బియ్యం పుస్తె మట్టెలు, ఆర్థిక సాయం అందిస్తున్నట్లు, క్రికెట్ టోర్నమెంట్స్, దేవాలయాలకు ఆర్థిక సాయం, క్రికెట్ కిట్స్, వాలీబాల్ కిట్స్ అందజేస్తూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడంలో ముందుంటున్నట్లు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### కరీంనగర్ డిస్ట్రిక్ట్ అలయన్స్ క్లబ్ గవర్నర్ గాలిపెల్లి నాగేశ్వర్

కరీంనగర్,అక్టోబర్2 (మనం న్యూస్): పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని కరీంనగర్ డిస్ట్రిక్ట్ అలయన్స్ క్లబ్ గవర్నర్ గాలిపెల్లి నాగేశ్వర్ అన్నారు. హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 39 వ డివిజన్ విద్యానగర్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మహాత్మ గాంధీ 154 వ జన్మదినం సందర్భంగా 'పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత, ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం'అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను కరీంనగర్ డిస్ట్రిక్ట్ అలయన్స్ క్లబ్ గవర్నర్ గాలిపెల్లి నాగేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా గుర్తించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడు గాంధీజీ కలలు కన్నా స్వచ్ఛమైన భారత నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. హమ్ సంస్థ వారు గత తొమ్మిది సంవత్సరాల నుండి స్వచ్ఛ భారత్ నిర్మాణంలో భాగంగా ప్రతి డివిజన్ లో స్వచ్ఛభారత్ ర్యాలీలు తీస్తూ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ వాల్ పోస్టర్‌లను వివిధ కూడల్లో అతికించి తమ వంతు బాధ్యతగా కరీంనగర్ ప్రజలకు అవగాహన కలి గిస్తున్నారని తెలిపారు.డివిజన్ కార్పొరేటర్ కొండపల్లి సరిత సతీష్ మాట్లాడుతూ కార్పొరేషన్ వారు ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిర్మూలించాలని అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కె. సరిత సతీష్, ఎస్.మునిగోపాల్, మల్లారెడ్డి, జి. శివ ప్రసాద్, ఎం. వేణుగోపాల్, కె. స్వరూప శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## సింగరేణిలో కార్మికులకు యధావిధిగా వేతనాల చెల్లింపు

### ఆందోళన అవసరం లేదు: టిబిజికెఎస్



మంచిర్యాల, అక్టోబర్ 2 (మనం న్యూస్): సింగరేణి కార్మికులకు యధావిధిగా మూడవ తేదీన వేతనాలు చెల్లిస్తారని టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంక ట్రావు, ప్రధాన కా ర్యదర్శి మిరియాల రాజిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు కెంగర్ల మల్లయ్యలు సోమవారం ప్రకటించారు. సింగరేణి కార్మికులను కొంత మంది గందరగోళ పరుస్తున్నారని, కోల్ ఇండియాతో పాటు ఇక్కడ కూడా వేతనాలు నిలిపివేస్తున్నారనే ప్రచారం సాగిస్తున్నారని, వాటిని కార్మికులు విస్మరించవద్దని సూచించారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన జీత భత్యాల పే స్లిప్పులు ఎస్ఏపి సిస్టంలో కనిపించక పోవడం వల్ల ఆందోళన రేకెత్తిందని, కోల్ ఇండియా అధికారుల సంఘం తప్పుపట్టి 11 వ వేతన ఒప్పందం సరిగా జరగలేదని జబల్పూర్ హై కోర్ట్ లో కేసు వేయడం, కోర్ట్ తీర్పు ఇవ్వడమే దీనికి కారణమని తెలిపారు. ఈ నేపథ్యంలో కోల్ ఇండియా యాజమాన్యం అప్పీలుకు వెళుతున్న దృష్ట్యా ఈ నెల 3 వ తేదీన కాకుండా ఆ తర్వాత చెల్లిస్తామని చెప్పడం, సర్కులర్ కూడా జారీ చేయడం, దాంతో ఇక్కడ సింగరేణిలో పే స్లిప్పులు కనిపించకపోవడం తో ఆందోళనల మొదలైందని పేర్కొన్నా రు. తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం తన బాధ్యతగా సింగరేణి యాజమాన్యంతో మాట్లాడిందని, ఈ నెల మూడవ తేదీన యధావిధిగా వేతనాల చెల్లింపు కొనసాగుతోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు ఏర్పడటానికి జాతీయ సంఘాల వైఫల్యమే కారణమని వారు విమర్శిం చారు. జాతీయ సంఘాలు అనుసరిస్తోన్న వైఖరి సరిగా లేదని, సమ్మె నోటీసు ఇచ్చేసి చంకలు గుద్దుకుని, మళ్లీ పొడిగించుకునే వ్యవహారం అంతా ఒక డ్రామా లాగ కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కోల్ ఇండియా లో వేతనాల చెల్లింపు ఆగినప్పటికీ, జాతీయ సంఘాలు ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నా కూడా, తాము యాజమాన్యంతో సంప్రదించి వేతనాల చెల్లింపు ప్రక్రియ యధావిధిగా కొనసాగించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## గ్రామపంచాయతీలో గాంధీ జయంతి వేడుకలు



మంథని,అక్టోబర్ 02,మనం న్యూస్ : మంథని మండలం లోని చిన్న ఓదాల గ్రామ పంచాయతీలో 154 వ గాంధీ జయంతి సందర్భంగా సోమవారం సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్,పల్లె చంద్రశేఖర్ ,మంథని సుధాకర్ ,బుద్దార్తి సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

### ఎమ్మెల్యే దివాకర్‌రావు

### లక్షెట్టిపేట్‌లో రూ.25 కోట్ల పనులకు శంకుస్థాపన



లక్షెట్టిపేట్, అక్టోబర్ 2 (మనం న్యూస్): ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తెలిపారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తోందన్నారు. ప్రతి వార్డు లో సీ సీ రోడ్డు, డ్రైనేజి, విద్యుత్ అలంకరణ, ఇతర అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి కుటుంబానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఖచ్చితంగా మేలు జరిగిందన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని వివరించారు. రైతు బంధు, రైతు భీమా, ఆసరా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు, రైతులకు ఉచిత విద్యుత్ లాంటి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలకు నిద్ర పట్టడం లేదని ఏద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి సీఎం కేసీఆర్ మరోసారి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి కి చిరునామాగా మారిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడమే తమ అభిమతమని వివరించారు. ప్రతిపక్షాల అర్ధరహిత ఆరోపణలు పట్టించుకోకుండా కేవలం అభివృద్ధి, సంక్షేమం మీదనే ఎమ్మెల్యే దివాకర్ రావు దృష్టి సారించారని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే దివాకర్ రావు రూ.25 కోట్లతో పలు కాలనీల్లో శంకుస్థాపనలు, రూ.3 కోట్ల 25 లక్షలతో పలు పనులు ప్రారంభించారు. అదే విధంగా గోదావరి రోడ్ లో ఎలక్ట్రీషియన్, ప్లంబర్స్ అసోసియేషన్ భవన్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గడికొప్పుల ఉమాదేవి కిరణ్,గోడిసేల లక్ష్మి,రాజన్న, బీ ఆర్ ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కట్ల చంద్రయ్య, నాయకులు నడిమెట్ల రాజన్న, చింత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాల నిలుపుదల కుట్రను సింగరేణి కార్మికులు గుర్తెరుగాలి

### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య




మంచిర్యాల, అక్టోబర్ 2 (మనం న్యూస్):11వ వేతన ఒప్పందం సెప్టెంబర్ నెల జీతాలు సింగరేణిలో కార్మికులకు పాత పద్ధతి ప్రకారం చెల్లిస్తారని, కార్మికులు ఆందోళన పడవలసిన అవసరం లేదని, ఇందులో జరిగిన కుట్రను కార్మికులు తెలుసుకోవాలని సింగరేణి కాలరీస్‌వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, వేజ్ బోర్డు మెంబర్ వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కోల్ ఇండియాలోని కొంతమంది అధికారులు కార్మికుల, అధికారుల జీతాల వత్యాసంపై డిపిఇ గైడ్ లైన్స్ పాటించక పోవడం వల్లనే ఈ సమస్య తలెత్తిందన్నారు. జబల్ పూర్ కోర్ట్ కు వెళ్లిన సందర్భంలో కోల్ ఇండియా న్యాయస్థానం యాజమాన్యాన్ని మాత్రమే పార్టీని చేసిందని, సింగరేణి గురించి ప్రస్తావించలేదని స్పష్టం చేశారు. కానీ టిబిజికెఎస్ మాత్రం తామే వేతనాలిప్పిస్తున్నట్లు ఫోజులు కొడుతోందని విమర్శించారు. యాజమాన్యం కూడా టిబిజికెఎస్‌తో చేతులు కలిపి కార్మికులను అయోమయంలోకి నెట్టిందని పేర్కొన్నారు. టిబిజికెఎస్ చేస్తోన్న కుట్రలను కార్మికలోకం గమనించాలని సీతారామయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సారి కార్మికుల్లో ప్రభుత్వం మీద టిబిజికెఎస్ మీద వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో, ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఇలాంటి ట్రిక్స్ ప్లే చేస్తున్నారని ఆరోపించారు. బదిలీవర్కర్లకు జనరల్ మజ్దూర్ ఇచ్చే విషయం లో నెలన్నర క్రితం సర్కులర్ ఇచ్చిన జనరల్ మజ్దూర్ ఆలస్యం చేసిన యాజమాన్యం రూపాయి కూడా జీతం పెరుగనిబదిలీ వర్కర్ల పర్మినెంట్ విషయంలో ఎన్నడూ లేని విధంగా చివరికి కెసిఆర్ పేరు వాడుకోవడం కూడా చీఫ్ ట్రిక్ గా చూడవచ్చన్నారు. చివరకు కార్మికుల వేతనాల విషయంలోనూ రాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

కార్మికులకు వేతనాలు అందించడం లేదన్న వార్తలు వెలువడినప్పుడు కనీసం ఎలాంటి ప్రకటన చేయని టిబిజికెఎస్ తామే వేతనాలు అందించేలా కృషి చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్, నాయకులు ముస్కె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై కెటిఆర్ వైఖరి స్పష్టం చేయాలి

### టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి



మెట్ పల్లి, అక్టోబర్ 2 (మనం న్యూస్): ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణపై మంత్రి కెటిఆర్ వైఖరి తెలియజేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి షేర్ నర్సారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 3న మంగళవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ జగిత్యాల జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జగిత్యాల జిల్లాలోని ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయిన ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వంద రోజుల్లో తెరిపిస్తామని వాగ్దానం చేసిన కేసీఆర్ ప్రస్తుతం ఆ ఊసే ఎత్తకుండా తప్పించుకునే ధోరణిని అవలంభిస్తున్నారని ఆరోపించారు. చెరుకు రైతులు ఎన్ని రకాలుగా ఉద్యమాలను , నిరసన కార్యక్రమాలను చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏలాంటి స్పందన రాకపోవడం బాధాకరమైన విషయమన్నారు. అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆ హామీని నెరవేర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుండడంతో చెరుకు రైతులు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారని శేర్ నర్సారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు . రైతులు ప్రస్తుతం చెరుకు పంటను120 కిలోమీటర్ల దూరంలో ఉన్న కామారెడ్డి ఫ్యాక్టరీకి తరలించడం ద్వారా రవాణా ఖర్చు భారంగా మారిందని, టన్నుకు 800 రూపాయల రవాణా ఖర్చుల భారం మీద పడుతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కెటిఆర్ పర్యటన సందర్భంగా స్పష్టమైన వైఖరి తెలపాలని, లేకపోతే రాబోయే ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం , జిల్లా కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు అందె మారుతీ బాపూజీ, మెట్ పల్లి పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్ముల సంతోష్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ ముఖీమ్, గోపిడి అక్కెపల్లి , ప్రకాశ్ , తదితరులు పాల్గొన్నారు .

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్



చిగురుమామిడి,అక్టోబర్2( మనం న్యూస్): చిగురుమామిడి మండల బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీని సోమవారం బీసీ సంక్షేమ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ సోమవారం ప్రకటించారు. ముందుగా మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు ఏకం కావాలని, రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారన్నారు. బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా సుందరగిరి గ్రామానికి చెందిన కంది శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా జీల హరీష్, కోశాధికారిగా ఎనగందుల ఆంజనేయులును నియమించారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### జడ్జి ప్రియాంక



సుల్తానాబాద్,అక్టోబర్ 02 మనం న్యూస్ : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి జిఎస్ఎల్ ప్రియాంక అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించి కోర్టు పరిసర ప్రాంతాలను జడ్జి ప్రియాంక, న్యాయవాదులు,కోర్టు సిబ్బందితో కలిసి శుభ్రం చస్త్రశారు. అలాగే మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి జడ్జి ప్రియాంక,పలువురు న్యాయవాదులు పూలమాలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జడ్జి ప్రియాంక మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని,స్వచ్ఛత పాటించడం మనందరి బాధ్యత అని అన్నారు.అహింసా మార్గం ద్వారా భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన గొప్ప మహానీయుడు గాంధీజీ ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూసారావు బాలకిషన్ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్,ఎజిపి మేకల తిరుపతిరెడ్డితో పాటు పలువురు న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు



వీణవంక-అక్టోబర్02 (మనం న్యూస్): మండలంలోని కొండపాక గ్రామంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలను గ్రామ ఉపసర్పంచ్ రామగుండం రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జాతిపిత విగ్రహానికి రాజ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## ముత్తారంలో ఘనంగా మహాత్మాగాంధీ 154వ జయంతి

ముత్తారం,అక్టోబర్ 02,మనం న్యూస్ : ముత్తారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో సోమవారం బిజెపి పార్టీ ముత్తారం మండల అధ్యక్షుడు,పెయ్యాల కుమార్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 154 వ జయంతి లాల్ బహుదుర్ శాస్త్రి 119 వ జయంతి వేడుకలను చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్ము శ్రీనివాస్,దేవునూరి కొమురయ్య, కెక్కర్ల మహేష్,బొడ్డు సారయ్య, చొప్పరి సమ్మయ్య, వడ్ల మహేందర్,కసిఓజ్జుల మల్లయ్య, మల్యాల రాజయ్య, పిట్టల రాజమల్లు,ఎర్ర నరేష్,తాడూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



మంథని,అక్టోబర్ 02,మనం న్యూస్ : మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామానికి చెందిన పోయిల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాలర్పించారు.అనంతరం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ నాగుల రాజయ్య వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.అలాగే గాంధీ జయంతి సందర్భంగా సోమవారం గ్రామంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గెల్లె మల్లేష్,గువ్వల మల్లేష్,ఎడ్ల రాజయ్య, జంజర్ల మొగిలి, లింగాల నరేష్,ముత్యాల చంద్రశేఖర్,దువాసి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత



సుల్తానాబాద్,అక్టోబర్ 02 మనం న్యూస్ : గాంధీ మహాత్ముడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సుల్తానాబాద్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్ అన్నారు.సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గాంధీ మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక గాంధీనగర్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి మహాత్మగాంధీ అని గాంధీజీ శాంతియుత మార్గంలో దేశాన్ని సాధించారని అదే శాంతి సందేశాన్ని దేశానికి అందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అనుమాల అరుణబాబురావు,పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి,కూకట్ల గోపి,చింతల సునీతరాజు,రెవెల్లి తిరుపతి,దున్నపోతుల రాజయ్య, గుర్రాల శ్రీనివాస్,కమిషనర్ మల్లికార్జున్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.అనంతరం స్వచ్ఛత హీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న పలువురికి చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్,కమిషనర్ మల్లికార్జున్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందించారు.

## చంద్రబాబు దీక్షకు సంపూర్ణ మద్దతు

### టిడిపి కార్యాలయంలో సత్యమేవజయతే దీక్ష: వంచ శ్రీనివాసరెడ్డి



కరీంనగర్, అక్టోబర్ 2 (మనం న్యూస్): గాంధీ జయంతి రోజున రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో చంద్రబాబుకు జరిగిన అన్యాయంపై ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్ష చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ భువనేశ్వరి చేపట్టిన ఒకరోజు దీక్షకు కూడా తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్ఖానాగడ్డ చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సత్యమేవజయతే దీక్షలో పాల్గొని బాబుకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాణపు ఆగయ్య, పార్లమెంటు ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్, పార్లమెంట్ అధికార ప్రతినిధి దాసరి రామకృష్ణారెడ్డి, వాణిజ్య సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఎలిమిళ్ళ కిషన్, పట్టణ ప్రధాన కార్యదర్శి హయగ్రీవ చారి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, మహిళ ప్రధాన కార్యదర్శి అనవేని రజిత, ఎస్.కె అహ్మద్, జోగేంద్ర సింగ్, సాధినేని ప్రభాకర్,మేకల రాజ మల్లయ్య, సంధి మునిరాజ్, ఇట్టే మల్లేశం, కుమ్మరి దుర్గయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



శంకరపట్నం; అక్టోబర్2( మనం న్యూస్): శంకరపట్నం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బసువయ్య ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ మాట్లాడుతూ స్వేచ్ఛ స్వతంత్రం కోసం కోట్లాది ప్రజలను ఒక్క తాటిపై శాంతియుతంగా నడిచేలా చేసిన వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. మహాత్మా గాంధీ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచాడన్నారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు పెంట సాంబయ్య, కిషన్ సెల్ మండల అధ్యక్షులు తుమ్మేటి రాజ్జి రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు నాంపల్లి తిరుపతి ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గరిగే ప్రభాకర్. మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి. మండల యూత్ అధ్యక్షులు మహమ్మద్ ఈసముద్దీన్. కొత్తగట్టు గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి. సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ షేక్ అమీర్, ఎన్ ఎస్ సి ఐ అధ్యక్షులు మొహమ్మద్ అయాన్, గ్రామ శాఖ అధ్యక్షులు మొలంగూరి సదానందం. ముఖ్య నాయకులు కల్లేపల్లి రాజయ్య తిరుపతి, బడిష శ్రీనివాస్ సంపత్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో గాంధీ విగ్రహం వద్ద జర్నలిస్టుల నిరసన



మంథని,అక్టోబర్ 02,మనం న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన పిలుపులో భాగంగా సోమ వారం మంథనిలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి మంథని పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ దేశంలో మీడియాతో పాటు అందులో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావాలని,దేశంలో విభిన్న రంగాలకు చెందిన వారితో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులను పునరుద్ధరించాలని,జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు,ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు సమ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కొమురోజు చంద్రమోహన్,జిల్లా కోశాధికారి పెండ్యాల రామ్‌కుమార్,సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి,మహావది సతీష్,తగరం రాజు,రావుల తిరుమల్,లక్కాకుల నాగరాజు,మాటేటి కుమార్,లింగాల సురేష్,కేసారపు రవి,బండారు సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అమూల్ బేబి కేటీఆర్

## ఏరోటికాడ పాట..ఆరోటి కాడనే

### అబద్దాలు చెప్పడంలో కేటీఆర్‌ను మించినోడు లేరు

### బయటపడ్డ కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తీ

### కాంగ్రెస్ ఓటువేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేసినట్లే

### బీజేపీ నేత గొట్టెముక్కుల సురేష్‌రెడ్డి ధ్వజం



పెద్దపల్లి, అక్టోబర్ 02(మనం ప్రతినిధి): కల్లబొల్లి మాటలు, ఎక్కడి పాట అక్కడే, అబద్దాలు చెప్పడంలో పురపాలక మంత్రి కేటీఆర్‌ను మించినోడు లేడని, విదేశాలలో చదువుకున్నా.. సంస్కారం లేదని తన తండ్రి వయసున్న దేశ ప్రధానిని గౌరవించలేని సంస్కారహీనుడని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టెముక్కుల సురేష్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు ఓటు వేసినట్లే నని, కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే బీఆర్ఎస్‌కు అమ్ముడు పోవడం ఖాయమని స్వయంగా మంత్రి కేటీఆర్ స్పష్టం చేశాడని ఎద్దేవాచేశారు. మంత్రి కేటీఆర్ ఓ సినిమా ఎంటర్‌టెయిన్మెంట్‌స్టార్‌లా వ్యవహరించారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కలిసి చేస్తున్న మట్టి, ఇసుకదందా, అక్రమ వసూలు, కమీషన్లు దండుకున్నా వాటి గురించి ఎందుకూ మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల చెవిలో పువ్వులు పెట్టడం కోసమే సుడిగాలి పర్యటనలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గొర్రెలను కొన్నట్టు కొనడం బీఆర్ఎస్ పార్టీకి చెల్లుతుందని విమర్శించారు. రెండు పార్టీలు కలిసి తెలంగాణా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం రూ. లక్షల కోట్ల నిధులు నిచ్చినప్పటికి, అబద్దాలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ములుగు జిల్లాలో రూ.9వందల కోట్లతో సమ్మక్క-సారక్క పేరున గిరిజన యూనివర్సిటీ, పసుపుబోర్డు ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి దన్యవాదాలు తెలిపారు. రానున్న తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఓడి పోవడం ఖాయమని, కాశాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈసమావేశంలో మాజీ సర్పంచ్ కందునూరి ప్రమోద్‌రావు, వునుకొండ భూమయ్య, మోర మనోహర్, సయ్యద్ ఫయాజ్, అడ్వకేట్ క రుణాకర్, మోసంపల్లి శ్రీధర్, వైద తిరుపతి, శానగొండ సంపత్‌చారి, జక్కుల శ్రీకాంత్, రెండ్ల వేణు, రజనికర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం లేదు..!?

### పెద్దపల్లి నియోజకవర్గానికి నిధులు లేవి..

### తెలంగాణలో 24గంటల కరెంట్ ఎక్కడా..

### తుప్పు పట్టిన ఎమ్మెల్యే బంగారమా...

### తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం..

### మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు



పెద్దపల్లి,అక్టోబర్02(మనం ప్రతినిధి): మంత్రి కేటీఆర్ అమూల్ బేబీ లాంటి వాడని, నీకు రాజకీయ పరిజ్ఞానం ఉందాని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు ధ్వజమెత్తారు. మంత్రి కేటీఆర్ పెద్దపల్లి పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్ చేసిన ప్రసంగాన్ని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు తీవ్రంగా ఖండించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ పెద్దపల్లికి వస్తే భయంతో కాంగ్రెస్‌పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టుచేయించావని మండిపడ్డారు. తను ఎవరి మోచేతి నీళ్లు త్రాగే వాన్ని కాదని, బీఆర్ఎస్ పార్టీలోకి వస్తానని వ్యక్తిగతంగా దిగజారిన మాటలు, సొల్లు కబుర్లు చెప్పి నాపైతప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. చెన్నూర్, రామగుండం నియోజకవర్గాలలో నిధులు మంజూరు చేసి, పెద్దపల్లి నియోజకవర్గానికి ఎలాంటి నిధులు కేటాయించకుండా చేతులు దులుపుకున్నావని ఆరోపించారు. పెద్దపల్లి పార్లమెంట్ కేంద్రం అయినా నిధులు మంజూరు చేయకుండా దాటవేసి, బస్సు డిపో ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే ఇసుక, మట్టి మాఫియా చేసి నాశనం చేస్తున్న ఎమ్మెల్యేను పట్టుకొని బంగారం అంటూ రూపకల్పనా చేసి పోతావా, ఇవ్వన్ని అక్రమాలు కనబడలేదా..అంటూ ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో 24గంటల కరెంట్ ఎక్కడ వస్తుందో చెప్పాలని కేటీఆర్, మీ ఎమ్మెల్యేతో రండి అని సవాల్ విసిరారు. తెలివి తక్కువ వాళ్లే కరెంట్ తీగలు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. మీరు దొంగతనంగా విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని లాగ్ బుక్‌లను ఎత్తుకుపోయిన ఘనత మీదేనని, లాగ్ బుక్‌లను చూసి ఎన్ని గంటలు కరెంట్ వస్తుందో తెలుస్తుందని, 24గంటల కరెంట్ రాకుంటే నీఎమ్మెల్యే మరియు కేటీఆర్ రాజకీయ సన్యాసం స్వీకరిస్తారా అని సూటిగా ప్రశ్నించారు. తుప్పు పట్టిన ఎమ్మెల్యే రైతుల వడ్లు దోచుకోవడంలో నెంబర్ 1గా అభివర్ణించారు. సర్పంచులు, ఎంపీటీసీలు చేసుకునే పనులు కూడా స్థానిక ఎమ్మెల్యే కాంట్రాక్టు అవతారమెత్తి జేబులు నింపుకుంటూ ప్రజా ప్రతినిధుల పొట్టలు కొడుతున్నారని ఆరోపించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మట్టి దొంగ, ఇసుక మాఫియా, మద్రాస్ కోర్టు ఆర్డర్ ఇచ్చినా కూడా ఇసుక ఆగడం లేదని, పర్యావరణాన్ని దోచుకున్న స్థానిక ఎమ్మెల్యేను ఏమనాలో మీరే చెప్పాలని హితవు పలికారు. స్థానిక ఎమ్మెల్యే ఓడిపోతారనే భయంతో పరోక్షంగానే కేటీఆర్ చెప్పారని అన్నారు. తొమ్మిదన్నర కాలంలో ఎం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో బీఆర్ఎస్ పార్టీని నమ్మె స్థితిలో ప్రజలు లేరని చౌకదారు మాటలతో ప్రజలు విసిగి పోయారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కర్ణాటకకు పోదాం..అక్కడ కాంగ్రెస్‌పార్టీ అమలు చేస్తున్న పథకాలు ఏవిధంగా అమలు అవుతున్నాయోలేదో చూపిస్తానని సవాల్ విసిరారు. రానున్న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపిస్తామని అన్నారు. ఈసమావేశంలో ఎల్ రాజయ్య, అంతటి అన్నయ్య గౌడ్, నూగిల్ల మల్లయ్య, మినుపాల ప్రకాష్‌రావు, భూషనవేన సురేష్‌గౌడ్, కడార్ల శ్రీనివాస్, దొడ్డుపల్లి జగదీష్, సాయిరి మహేందర్, తూముల సుభాష్, బొడ్డుపల్లి తిరుపతి, తాడూరి శ్రీమాన్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేసీఆర్ సేవాదళం స్టేట్ ఆర్గనైజర్‌గా మడ్డి శ్రావణ్

పెద్దపల్లి,అక్టోబర్02(మనంప్రతినిధి)గాంధీ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేసీఆర్ సేవాదళం స్టేట్ ఆర్గనైజర్‌గా మడ్డి శ్రావణ్‌ను నియమించారు. సోమవారం మండలంలోని హన్మంతుని పేట గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. నాపై నమ్మకంతో స్టేట్ ఆర్గనైజర్ పదవి కేటాయించిన కేసీఆర్ సేవాదళం వ్యవస్థాపకులు డా.మహమ్మద్ అమీర్‌కు శ్రావణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాడగోని శ్రీనివాస్, ఎలిగేడు మండల ప్రెసిడెంట్ దేవ ప్రవీణ్, రాకేష్, హన్మంతునిపేట గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

## మెగా రక్తదాన శిబిరంలో కలెక్టర్ దంపతులు





పెద్దపల్లి, అక్టోబర్ 02(మనం ప్రతినిధి): ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసేందుకు పెద్దపల్లి పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పెద్దపల్లి ఐటిఐ మైదానంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో జిల్లా కలెక్టర్ దంపతులు పాల్గొని రక్తదానం చేశారు. సోమవారం రామగుండం పోలీస్ కమీషన రేట్ పరిధిలోని పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీస్‌వారి ఆధ్వర్యంలో పెద్దపల్లి ఐటిఐ మైదానంలో 6166మందితో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, కలెక్టర్ సతీమణి హమ్నా మరియం ఖాన్, ఐఎఫ్ఎస్‌లను డప్పు వాయిద్యాలు, కోలాటం, ఆటపాటలతో ఘనస్వాగతం పలికారు. రక్తదానం చేసిన అనంతరం కలక్టర్ దంపతులకు సర్టిఫికెట్లను, మోమెంటోలను సి.పి రెమా రాజేశ్వరీ ప్రదానం చేశారు. మోగా రక్తదాన శిబిరంలో మొత్తం 19 బ్లడ్ బ్యాంక్‌లు పాల్గొన్నాయి. వీటిలో 12 ప్రభుత్వ ఆసుపత్రుల బ్లడ్ బ్యాంకులు, 7రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులు పాల్గొన్నాయి. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, డీసీపీ వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్, సి.ఐ అనిల్‌కుమార్, ఎస్సైలు ఇతర పోలీసు అధికారులు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్‌కుమార్,రెడ్‌క్రాస్ సభ్యులు, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, యువతి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు



నిజామాబాద్, ప్రతినిధి అక్టోబర్ 2 (మనం న్యూస్): గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, నగర మేయర్ దండు నీతూకిరణ్‌లతో పాటు ఇతర ప్రజాప్రతి నిధులు, అధికారులు పాల్గొని గాంధీ, శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గాంధేయ మార్గం అందరికి ఆదర్శం, అనుసరణీయమన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో అహింసా మార్గాన్ని ఎంచుకుని, అలుపెరుగని పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహనీయుడు మహాత్మాగాంధీ అన్నారు. అన్ని కులాలు, మతాలు, అన్ని వర్గాల వారిని ఏకతాటిపైకి చేర్చి అహింసా పద్ధతిలోనే ఆంగ్లేయులతో పోరాడారని గుర్తు చేశారు. మహాత్ముడు చూపిన అహింసా మార్గం అన్ని కాలాలకు, అన్ని తరాల వారికి ఆదర్శం, అనుసరణీయమని అన్నారు. నగర మేయర్ దండు నీతూకిరణ్ మాట్లాడుతూ, అహింసా, సత్యాగ్రహంను ఆయుధంగా మల్చుకుని భారత స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లిన ఆదర్శనీయులు మహాత్మా గాంధీ అన్నారు. అహింసా మార్గంలోనే సుదీర్ఘ పోరాటం చేసి ఆంగ్లేయులను పారద్రోలి దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సాధించి పెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే తెలంగాణ అభివృద్ధి

### - బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి



మంథని,అక్టోబర్ 02,మనం న్యూస్ : మంథని పట్టణంలోని బిజేపి పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోండాపాక సత్యప్రకాష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ ములుగు జిల్లాకు గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో బిజెపి అధికారంలో లేకున్నా రాష్ట్ర అభివృద్ధి కొరకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (రైల్వే వాగన్ తయారీ,మరమ్మత్తుల) వరంగల్,అజం జాహి మిల్లు,నిజామాబాద్‌లో పసుపు బోర్డు,ఆర్ఎఫ్‌సిఎల్,ఎఫ్సీఐ,సమ్మక్కసారక్క గిరిజన విశ్వవిద్యాలయం,లాంటి చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారనీ అన్నారు. దేశంలోని వెనుకబడిన తరగతుల కొరకు విశ్వకర్మ పథకాన్ని ప్రవేశపెట్టి వారి జీవితాలో వెలుగులు నింపేలా కృషి చేస్తున్నారనీ అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల తెలంగాణగా మారుస్తుంటే బిజెపి ప్రభుత్వం తెలంగాణకు బాసటగా నిలుస్తుందని రానున్న ఎన్నికల్లో కేంద్రంతోపాటు తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్‌తో తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా అభివృద్ధి చేయగలరని వారు అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం బిజెపి మాత్రమే అని దానికి నిదర్శనం నిజామాబాదులో ఏర్పాటు చేస్తున్న పసుపు బోర్డు,రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరోగ్యశ్రీ పూర్తిస్థాయిలో విజయవంతం కాకపోవడంతో కేంద్ర పథకమైన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని రాష్ట్రంలో అమలుపరుస్తుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి పోతార వేణి క్రాంతికుమార్,మంథని నియోజకవర్గ కో కన్వీనర్ నాంపల్లి రమేష్,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు బొసెల్లి మౌలిక,మండల ప్రధాన కార్యదర్శి ఆరే ఓదెలు,ఉపఅధ్యక్షులు రేపాక శంకర్,సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్,బోయిని నారాయణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బిజేపి మండల సమీక్షాసమావేశం

ఇల్లందకుంట మనం న్యూస్: మండలకేంద్రంలో భారతీయ జ నతాపార్టీమండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన మండల సమీక్షాసమావేశం, బూత్‌సంపర్క్ అభి యాన్ కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ,మాజీ ప్రధాని లాల్‌బహుదూర్‌శాస్త్రి ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి మండల కమిటీలు, బూత్‌కమిటీలు శక్తికేంద్రాలను పరిశీలించారు. అనంతరం వెంకట్‌రెడ్డిని పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శి బైరెడ్డి రమణారెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జిలు ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్‌రెడ్డి, అబ్బిడి తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, మట్ట పవన్‌రెడ్డి, పాపిరెడ్డి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

## ఎన్‌మార్ట్‌లో విద్యుత్ షాక్ తో చిన్నారి మృతి

### - ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు
### - రాళ్ల దాడి.. స్తంభించిన ట్రాఫిక్...



నిజామాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్): ఎన్ మార్ట్‌కు షాపింగ్ కోసం వెళ్ళిన ఆ కుటుంబంలో విషాదం నెలకొంది . మార్ట్‌లో ఫ్రిడ్జ్ షాక్ తగలడంతో నాలుగేళ్ల చిన్నారి మృతి చెందింది. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం నవీపేట్‌కు చెందిన రాజశేఖర్ భార్య సంయుక్త వారి నాలుగేళ్ల కూతురు రిషిత తో కలిసి నందిపేట్ లోని ఎన్ మార్ట్ లో షాపింగ్ కోసం వెళ్ళారు. కుటుంబ సభ్యులు షాపింగ్ చేస్తున్న సమయంలో నాలుగేళ్ల చిన్నారి రిషిత రిఫ్రిజిరేటర్ డోర్ ఓపెన్ చేయబోయింది. ఈ క్రమంలో చిన్నారి విద్యుత్ షాక్ కు గురైంది. ఇది గుర్తించిన కుటుంబ సభ్యులు చిన్నారిని హుటాహుటిన చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. పాపను పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించారు. పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఎన్ మార్ట్ ఎదుట ఆందోళనకు దిగారు. మార్ట్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే పాప మృతి చెందిందని కుటుంబ సభ్యులు వెల్లడిస్తున్నారు. యజమానులపై చర్యలు తీసుకోవాలని మార్ట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మార్ట్ యాజమాన్యం స్పందించకపోవడంతో రాళ్లతో దాడికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యుల ధర్నాతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మార్ట్ లోని సీసీ కెమెరాలను పరిశీలించగా విద్యుత్ షాక్ తోనే మృతి చెందిందని పోలీసులు సైతం నిర్ధారించారు.

## మంత్రి వేముల ఎన్నికల ఖర్చుకోసం చిన్నారి విరాళం

### - కిడ్డీ బ్యాంకు నుంచి రూ.3,840 అందించిన కృతిక



నిజామాబాద్, అక్టోబర్ 2 (మనం న్యూస్): మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిపైనున్న అభిమానంతో ఓ చిన్నారి తాను దాచుకున్న డబ్బును ఎన్నికల ఖర్చు కోసమని విరాళంగా అందించింది. ఏర్గట్ల మండలం నాగేంద్ర నగర్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు కృష్ణ కుమార్తె చిన్నారి కృతిక తన కిడ్డి బ్యాంక్ లో దాచుకున్న 3వేల84ం రూపాయలను మంత్రికి విరాళంగా అందజేసింది. చిన్నారి కృతిక అభిమానానికి మంత్రముగ్ధుడైన మంత్రి చిన్నారిని అభినందించారు. కల్మషంలేని చిన్నారి తనపై ఇంత అభిమానం చూపడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు.